THE ANDHRA PATRIKA - MADRAS

6 పేజీలు వెల 1 అణా.

చేనేతపారిశ్రామికుల దుస్థితికి ఆంధ్రప్రభుత్వ ఆందోళన : అధికారవర్గాల వర్చలు —4 వ పేజీ

ఆంధ్రపత్రిక

గోదావరి వరదబాధితులకు రామకృష్ణమిషన్ చేసిన సేవ : కార్యకర్త స్వామీజీ వివరణ —5 వ పేజీ

Regd. No. M. 111 సంపుటం 40. సంచిక 244 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారము 5-12-1953

ఈనెలాఖరునే తిరిగి ఆంధ్ర అసెంబ్లీ సమావేశం

కొరియాపై తిరిగి సమితిలో చర్చ

ఫ్రిబవరిలో జరిగే అవకాశం

రాజకీయ సమావేశంగురించి పార్లమెంటులో ప్రధాన మంత్రి ప్రకటన

న్యూయార్కు, డిసెంబరు 3 : కొరియా సమస్యను దర్శించే నిమిత్తం ఐక్యరాజ్య సమితి ఫిబ్రవరి 9 వ తేదీన సమావేశం కావాలని ఇండియా ఈవేళ రాజకీయసంఘంలో ఒక తీర్మానం ప్రతిపాదించింది. దీనిమీద కొద్దిరోజుల్లోనే చర్చజరగవచ్చును.

సమితి ప్రస్తుత సమావేశం వచ్చే మంగళవారం వాయిదా పడుతుంది, ఫిబ్రవరి 9 వ తిరిగి ప్రారంభం కావాలని ఈ తీర్మానం సూచిస్తున్నది. సమితి అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిట్ అవసరమనితోస్తే సమావేశాన్ని ఆలోపలే జరిపించవచ్చునని కూడా ప్రతిపాదిస్తున్నది.

సమితి ప్రస్తుత సమావేశం వచ్చే వారంలోనే సమాప్తమయి, సెప్టెంబరు వరకూ తిరిగీ జరగరాదని ఇంతవరకూ వాదిస్తున్న అమెరికా తన పట్టుదలను సడలించినట్లు తెలుస్తున్నది.

కొరియా రాజకీయ సమావేశ సమస్య

న్యూఢిల్లీ, డిసెంబరు 4 : కొరియా రాజకీయ సమావేశం జరిపే సమస్యను, అవసరమయితే, ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించవచ్చునని ప్రధాని నెహ్రూ ఈరోజు పార్లమెంటులో వెల్లడించారు. అయితే అది ఎవరు చేసేదీ ఆయన సూచించలేదు. అదీకాక, సమితి ప్రస్తుత సమావేశం 6 రోజుల్లోనే ముగుస్తున్నది కనుక ఇప్పట్లో దాని ప్రస్తావన రావటం సంభవించకపోవచ్చునని ఆయన అన్నారు.

పి. సుందరయ్యగారు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన ఈ అంశాలు తెలియజేశారు.

"దూర ప్రాచ్యంలో శాంతి కోసమూ, యుద్ధఖైదీల సమస్య పరిష్కారమయ్యేందుకూ కొరియా రాజకీయ సమావేశం వెంటనే జరగాలని ఇండియా మిగిలిన ప్రపంచంతోపాటు ఆశిస్తున్నది. యుద్ధఖైదీలకు నచ్చచెప్పే కార్యక్రమం ముగిసినతరువాతకూడా ఎన్నిరోజులు వేచుకోని ఖైదీల భవిష్యత్తును రాజకీయ సమావేశం చర్చించకపోతే, అసలు యుద్ధవిరమణ ఒప్పందంలోనే ఒక అంశం అమలు కాకుండా పోతుంది. అందువల్ల ఉభయపక్షాలు తిరిగీ సమావేశమై ఈవిషయమై ఒక ఏర్పాటు చేసుకోవటం ఉత్తమం.

సుందరయ్య: హాళిసన్ ఒప్పందం ప్రకారం జనవరి [illegible] సమావేశం జరక్కపోతే ఖైదీలను పౌరులుగా విడిచి పెడతారా? లేక బంధీచేసిన పక్షాలకు అప్పగిస్తారా?

నెహ్రూ: సమావేశం జరక్కపోతే ఏమవుతుందో నేను చెప్పలేను. ఖైదీలవిషయమై ఏమిచేస్తారో, ఒప్పందానికి ఎవరికివారు ఇచ్చే అర్థంమీద ఆధారపడివుంటుంది.

[illegible]

సుభాస్‌బోస్ భార్యా బిడ్డలకు ఆర్థిక సహాయం

రాజ్యసభలో ప్రధాన మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : నేతాజీ సుభాస్ చంద్రబోస్ భార్యా, కూతురూ వియన్నాలో వున్నారనీ, ప్రభుత్వం వాళ్ళకు ఆర్థిక సహాయం చేసేపద్ధతి ఏదీ పెట్టుకోలేదనీ, అసలు అటువంటి పద్ధతికి అవకాశం లేదనీ, ప్రధాని నెహ్రూ ఇవాళ రాజ్యసభలో చెప్పారు. అయితే అప్పుడప్పుడు వారూ వీరూ డబ్బు పంపిస్తున్నారని కూడా చెప్పారు. అయితే నేతాజీ భారత దేశం వచ్చేటప్పుడు ప్రయత్నం ఏమైనా జరిగిందా అని అడగ్గా, మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఆ విధంగా ఆహ్వానించడం జరిగిందనీ, ఆ తర్వాతకూడా చాలాసార్లు ఆహ్వానించామనీ చెప్పారు.

ప్రపంచశాంతిసాధనకు అమెరికా భారతదేశాల సమష్టి కృషి

ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఉద్బోధ

న్యూఢిల్లీ డిసెంబరు 3 : ప్రపంచ సమస్యలను అవగాహన చేసుకోవడంలో అమెరికా భారతదేశాలకు అభిప్రాయభేదాలు వున్నప్పటికీ, అన్ని దేశాలూ అందరూ ప్రజలూ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు కలిగివుండాలనీ, ప్రజలంతా శాంతియుతంగా కలిసిమెలిసి వుండగలగాలనీ అనే ఏకాశయ సాధనకు ఈ రెండు దేశాలూ కలిసి కృషిచేయగలవనేది నిశ్చయమని అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డు ఎం. నిక్సన్ ఇవాళ పార్లమెంటుసభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు.

భారతదేశం ఆసియా భవిష్యత్తు విషయంలోనే కాక, ప్రపంచ భవిష్యత్తు విషయంలోనే చాలా ప్రధాన మైన పాత్ర నిర్వహించగలదని అమెరికా భావిస్తున్నది. [illegible] భారతదేశం సాహచర్య భాగ్యం లభించినందుకు మేము గర్విస్తున్నాము. అన్ని దేశాలతోనూ శాంతియుత స్నేహ సంబంధాలు కలిగివుండటమే అమెరికా విధానం. అయితే శాంతి [illegible]

[illegible]

లో భారతదేశం పొందుతున్న విశేష ప్రాధాన్యాన్ని తెలుసుకొంటూ నే వున్నారని, శాశ్వత శాంతిస్థాపనకై తరుణ్ చేసే కృషిలో భారతదేశం యొక్క సానుభూతియుత సహకారం కోసం తాపత్రయ పడుతున్నారనీ అన్నారు. ఆసియాలో అమెరికాకు ప్రాదేశిక సైనికస్థావరాలు కానీ, ఆర్థిక స్థావరాలు కానీ, రాజకీయ ప్రాబల్యం కానీ ఏర్పరచుకోవాలనే ఉద్దేశం లేదు, ఆసియా ప్రజలకు ఆర్థిక స్వయంశక్తిత్వం, దురాక్రమణ నుంచి రక్షణ కలిగించడానికి తాము చేయగలిగిన సహాయం చేయాలనే అమెరికా ఉద్దేశమని అన్నారు.

[illegible]

రాంచీకేసి సహకారంకోసం

అమెరికా రాష్ట్రపతి

[illegible]

బ్రిటన్‌తో రాజీకి ఇరాన్ ప్రభుత్వ ఆతురత

వేషరతుగా రాజకీయ సంబంధాల పునఃప్రారంభానికి జహేదీ సంసిద్ధత

టెహ్రాన్, డిసెంబరు 3 : బ్రిటన్‌తో తిరిగి రాయబారి సంబంధాలను ఏర్పాటుచేసుకోవలసిందని జహేదీ ప్రభుత్వం బ్రిటన్‌ను కోరినట్లు ఇక్కడి రాజకీయవర్గాలవారు చెబుతున్నారు.

ఈ సంబంధాలను నెలకొల్పుకోవడం అనే ప్రయత్నానికి పూనుకోవలసింది బ్రిటనే నని, అందుకు జహేదీ ప్రభుత్వం ఏవిధ షరతులను పెట్టడంలేదని, ఇందువల్ల బ్రిటిషువారి చిత్తశుద్ధి అభివ్యక్తం అవుతాయని ప్రభుత్వం భావిస్తున్నదనికూడా ఈ వర్గాలవారు పేర్కొంటున్నారు.

అంటే ఈ సంబంధాలను ఏర్పాటు చేసుకోడానికి తాము సిద్ధంగా వున్నామనక, బ్రిటన్ మర్యాదను పాటించి నూనె వ్యవహారాలను పరిష్కారం చేసుకోడానికి అంగీకరించాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నది.

అయితే పర్షియాలో మతపక్షం నాయకుడు, పార్లమెంటు స్పీకరు అయిన అయతుల్లా కషానీ నేడు ఒక ప్రకటన చేస్తూ ఈ సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం తగదని, ఆ నూనె వ్యవహారం పైసలయినప్పుడే వీటిని ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు.

బ్రిటన్ వ్రాసిన ఈ లేఖకు సమాధానం పంపించేందుకు గాను జహేదీ రాజకీయ నేతలను, మాజీ మంత్రులను మాజీ ప్రధానులను, సెనెటర్లను, రాజీనామా చేయని మజిస్ సభ్యులను, సమావేశపరచి మూడురోజులుగా నానా తంటాలు పడుతున్నారు. హుసేన్ మకీలా ఒక్కడుమాత్రం ఈ ఆహ్వానాన్ని అంగీకరించలేదు. ఈ సభకు హాజరుకాలేదు. అజహేది పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ మకీలా తాను బ్రిటన్‌తో సంబంధాలు పెట్టుకోడానికి అంగీకరించనని, ఈ విషయాలలో పార్లమెంటుతో నూ రెవరితోను ప్రధానికి సమాలోచనలు జరిపే అధికారంలేదని ఉచ్చితంగా చెప్పివేశారు. పోతే ఇక ఇప్పుడు ఈ జెన్ ఉత్తరానికి జహేదీ తయారు చేయుచున్న ప్రత్యుత్తరం ఆదివారంనాటికి బ్రిటన్‌కు బట్వాడా కావచ్చునని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో అమెరికాకు స్థావరాలు

ఈజిప్టుకు నచ్చచెప్పడానికి గవర్నర్ జనరల్ తంటాలు

కైరో, డిశంబరు 3: ఈజిప్టులో దిగిన సందర్భంలో పాక్ గవర్నర్ జనరల్ ఇచ్చిన అధికారులకు తాము అమెరికాకు ఎట్టి సైనిక స్థావరాలను ఇవ్వం అని ఎంతచెప్పినప్పటికీ, అధికారులను ఇన్నటి ఎవ్వరూ నమ్మడంలేదు. ఈయన ఇంతచెప్పినా, ఈ చెప్పిన దానివల్లనే పాకిస్తాన్ అమెరికాకు స్థావరాలుఇచ్చి తీరుతుందన్న అనుమానం ఎక్కువైంది.

ఈ గవర్నర్ జనరల్ ఈజిప్షియన్ నాయకులతో జరిపిన చర్చలలో చలలో వారు ఈయన్ను ఆ స్థావరాల వ్యవహారాన్ని గురించి నిగ్గతీసి అడిగారు. ఆయన తన మాటలు ద్వారనీలో అదంతా అబద్దమని ఖండించారు. కాని ఆయన ఈ ఖండనవల్ల ఇక్కడి వారికి సంతృప్తి కల్గినట్లు కన్పించడంలేదు అని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

గయానా రాజ్యాంగం పరిశీలన సంఘం

జేమ్సురాబర్ట్సన్ అధ్యక్షుడుగా నియామకం

లండన్, డిశంబరు 2 : గయానాలో రాజ్యాంగం విషయమై పరిశీలన జరపడానికి తాము పంపిస్తున్న సంఘంలోని సభ్యుల పేరను, అధికారాలను, బ్రిటిష్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ సంఘానికి సూడాన్‌లో ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసి రిటైరయి కొత తిరిగి వచ్చిన సర్ జేమ్సు రాబర్ట్‌సన్‌ను అధ్యక్షునిగా నియమించారు. ఇక సభ్యులు [illegible], పీటర్ ఏండ్సన్, జార్జివుడ్ కోకులు మిగతా సభ్యులు.

ఈ సంఘం అధికారాలను లిఖిత పూర్వకంగా పార్లమెంటులో వివరించారు. గయానాలో రాజ్యాంగాన్ని రద్దు చేసిన పరిస్థితులను పునస్సమీక్షించుకొని, అంతులో, అంటే ఆ రాజ్యాంగంలో తగిన మార్పులను ఏం చెయ్యాల్సి ఉన్నదో తెలుపుతారు.

పోతే ఈ కమిషన్ 1954 జనవరిలో గయానాలో విడిది చేస్తుంది. ఆ రాజ్యాంగంలో మార్పులు అవసరం అనుకుంటే ఆ అధికారం కూడా దీనికి వుందని లిటిల్‌టన్ అన్నారు.

53-54 అర్థసంవత్సరం బడ్జెట్‌పై ఒకవారం చర్చ

కర్నూలులో ఇండ్ల నిర్మాణానికి రు. 25 లక్షల కేటాయింపు

కర్నూలు, డిసెంబరు 4 : ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో చివరిభాగానికి బడ్జెట్‌ను పరిశీలించే నిమిత్తం ఆంధ్ర అసెంబ్లీ ఈనెల 28 వ తేదీన సమావేశమవుతుం దనుకొంటున్నారు. ఈ బడ్జెటు పరిశీలనకు ఆంధ్రరాష్ట్ర శాసనసభ సమావేశం వచ్చే జనవరి మొదటివారంలో జరుగుతుందని మొదట అనుకొన్నారు. కాని అంతకంటె ముందుగానే యీ శాసనసభా సమావేశం ఏర్పాటుచేయబడుతుందని తెలుస్తున్నది.

ఆ సమావేశానికి నిర్ణయించబడిన తాత్కాలిక కార్యక్రమం ప్రకారం ఈ నెల 28 న అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదించబడుతుంది. బడ్జెట్ మీద సాధారణచర్చకు రెండురోజులు కేటాయిస్తారు. డిమాండ్లమీద జనవరి నాలుగవ తేదీనుంచి నాలుగురోజులపాటు వోటింగు జరుగుతుంది. అవసరమైతే ఇందుకు మరొకరోజు కూడా కేటాయించబడగలదు. జనవరి 11 వ తేదీన అప్రోప్రియేషన్ బిల్లు శాసనసభ పరిశీలనకు వస్తుంది.

బహుశా జనవరి 11 వ తేదీన ఈ ద్వితీయ సమావేశం ముగిసి, తిరిగి ఫిబ్రవరిలో శాసనసభ సమావేశం కావచ్చు.

కర్నూలులో ఉద్యోగులకు 500 ఇండ్లు

ఇరవై అయిదు లక్షలు ఖర్చుపెట్టి నిర్మించాలని నిర్ణయం

కర్నూలు, డిశంబరు 4 : రాజధాని నగరంలోని ప్రభుత్వోద్యోగుల నివాసానికి రకరకాల ఇండ్లు మొత్తం అయిదువందల వరకూ నిర్మించాలని ఆంధ్ర మంత్రివర్గం నిన్నటి సమావేశంలో నిర్ణయించి అందుకు తగిన ఉత్తరువు ఇచ్చింది. ఈ గృహనిర్మాణంలో నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల అవసరాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. ప్రస్తుతం వారిలో ఎక్కువ మంది ఇక్కడి డేరాలలో వుంటున్నారు.

ఈ యిండ్ల నిర్మాణానికి బడ్జెటులో 25 లక్షల రూపాయలు కేటాయిస్తారని తెలుస్తున్నది.

ఒక ఉపసంఘంవారు ఈ గృహనిర్మాణపథకం వివరాలు ఈ నెలపదవ తేదీన తయారుచేస్తారు. (పి. టి. ఐ.)

ఆంధ్ర ఆహారశాఖ కార్యదర్శి ఢిల్లీ ప్రయాణం

కర్నూలు, డిసంబరు 4 : ఆంధ్రలో ఆహార ధాన్యాల సేకరణ సరఫరా, ఆహార సమస్యలను గురించి కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ మంత్రితో చర్చించడానికిగాను ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. టి. రాజు గారు ముఖ్యమంత్రి ప్రకాశంపంతులు గారి నుంచి ఢిల్లీ వెళ్ళారు.

ప్రజాస్వామ్య రక్షణమార్గం సర్వులకూ దానిని చేకూర్చడమే

అమెరికా ఉపాధ్యక్షునికి భారత ఉపాధ్యక్షుని హితోపదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని సంరక్షించే ఏకైకమార్గం, అదిలేక నడిచిపోతున్న సర్వప్రజలకూ దాన్ని చేకూర్చడమేనని భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేడు పార్లమెంటు సభ్యుల సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్‌ను పరిచయం చేస్తూ అన్నారు.

దూరప్రాచ్య పర్యటన పరిసమాప్తి చేసుకొని స్వదేశం చేరాక నిక్సన్ ఆసియా, ఆఫ్రికాలు ముందడుగు వేస్తున్నాయని గ్రహించగలరన డంలో సందేహంలేదు. ఒక నవచైతన్యంతో ముప్పిరిగొంటున్న ఈ దేశాలు జాతి సమానత్వం, రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక పురోభివృద్ధి కావాలని స్పష్టంగా కోరుతున్నాయి. ప్రజలయొక్క న్యాయమైన ఈ కోర్కెలను అణచివేయటానికి సతమతమవుతున్న అంతరించుచున్న సామ్రాజ్య దేశాల తోటూను సంప్రదాయాల అదర్శాల మధ్యను నిక్సన్ గ్రహించే వుంటారని అనుకొంటాను. అమెరికా సంప్రదాయాలు, ఆదేశ రాజ్యాంగం, ఆ దేశ స్థాపకులు, ఆ దేశం అంగీకరించిన సమితి ప్రణాళిక-ఇవన్నీ కూడా జాతి సంబంధ, ఆర్థిక, రాజకీయ నిరంకుశత్వాలనుంచి స్వేచ్ఛ కావాలనే ఈ సహజ వాంఛను సంరక్షించాలనీ, తీర్పులనే అంటాయి. నేడు యీ ప్రపంచం ప్రమాద భూయిష్టమువుతుంది. నిక్సన్ తమ దేశం వల్లాక ప్రాచ్యదేశాలలో కల్లోలాలు ఏవిధంగా కలుగుతున్నవో, అది ఎటూ సహజమో, అవి ఏ విధంగా అంతరిస్తున్నవో, అవతరించనున్న భవిష్యత్తుకూ జరిగే సంఘర్షణలో తమ వారికి తెలియజేయగలరనుకొంటాను. అన్ని దేశాలూ స్నేహంగా, స్వతంత్రంగా వుండగలరని నా నమ్మకం. మేము శాంతికోసం కృషి చేసినా, దానికి వలసిన పరిస్థితులు ఏర్పడేందుకు కృషి చేసినా వాదిదానంతయొక్క పరమార్థం అదే. ఈ దేశంలో మేము పదవిని అధికారానికి సోపానంగాకాక, సేవకు అవకాశంగా భావించుతాము. ప్రభుత్వం ప్రజలకు సర్వాక త్రవంటిదిగా భావిస్తాము. అని రాధాకృష్ణ అన్నారు.

స్వాధీనం చేసుకునే భూములకు పరిహారం

31 సూత్రాన్ని సవరించ ప్రభుత్వ ఆలోచన

కలకత్తా, డిసెంబరు 3: భూమి స్వాధీనం చేసుకోవడంలో కలుగుతున్న యిబ్బందులను తొలగించడానికి రాజ్యాంగ విధానమునందలి 31 సూత్రమును సవరించ ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు భారత ప్రభుత్వ పునరుద్ధరణ శాఖ శ్రీ అజిత్ ప్రసాద్ జైయిను ఈవేళ ఇక్కడ ప్రకటించారు. ఇది పరిహారంగా ఇవ్వదగిన మొత్తానికి సంబంధించి వున్నది.

స్వాధీనం చేసుకునే భూములకు ప్రస్తుత శాస్త్ర ప్రకారం పరిహారం చెల్లించరాదని జైయిను అన్నారు.

మంత్రి యిక్కడ వున్న 5 రోజులలో శరణాగత పునరుద్ధరణ సమస్యను వివిధ రాజకీయ పక్షాలవారితో చర్చించారు.

అండమన్ దీవులలో శరణాగతుల పునరుద్ధరణ

కలకత్తా, డిసెంబరు 3 : తూర్పు బెంగాలు శరణాగతులను అండమన్ దీవులలో పునరుద్ధరించే విషయమై ఆడిగిన ఒక ప్రశ్నకు శ్రీ జైయిను సమాధానం చెప్పుతూ 500 కుటుంబాలకు యిదివరకే అక్కడ పునరావాసాలు కల్పించడమైందనీ, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 100కుటుంబాలు అక్కడికి వెళ్లాయనీ, సంవత్సరాంతం లోపుగా యింకా 300 కుటుంబాలు వెళ్లుతాయని తెలిపారు.

'డబ్బులభిస్తే అన్ని ప్రాజెక్టులూ ఒకేసారి ప్రారంభిస్తాం'

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి నిర్మాణ ప్రణాళిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 4 : "విజయవాడవద్ద కృష్ణానదికి రోడ్-బ్రిడ్జి-రెగ్యులేటరు నిర్మాణం, గోదావరి వరద నివారణ (కరకట్ట) కట్టల ఎత్తు ఎక్కువచేసే కార్యక్రమం, కడప-కర్నూలు కాలవ పునర్నిర్మాణం వెంటనే ప్రారంభించాలని మేము నిర్ణయించాము." అని నిన్నరాత్రి ఇక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా చెప్పారు.

"వ్యవసాయానికి నీరు సప్లయి చేయడానికి వినియోగపడే ప్రాజెక్టులన్నింటినీ వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం అనుకొంటున్నది. డబ్బుచి విషయమే పెద్ద సమస్యగా వున్నది. కరువు ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడానికి కేంద్రప్రభుత్వం కేటాయించిన అయిదుకోట్ల రూపాయలుకూడా అవసరాలకు చాలవు. కర్నూలు-కడప కాలవ పునర్నిర్మాణానికి ఆ అయిదు కోట్ల రూపాయలలో కొంత భాగాన్ని ప్రభుత్వం వినియోగించవచ్చు. మిగతా సొమ్ము మైనరు ప్రాజెక్టులకు ఖర్చు చేయబడుతుంది." వ్యవసాయపు పనులేమీ జరగని రోజులలో కూలీ మేం కర్నూలు-కడప కాలవను పునర్నిర్మించడం వీలవుతుంది.

వంశధారా ప్రాజెక్టు తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణపథకాలకు తగినంత డబ్బు ఇవ్వవలసిందిగా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిందనీ, కేంద్రప్రభుత్వం వద్దనుంచి అనుకూలంగా సమాధానం వస్తుందను కొంటున్నామనీ సంజీవరెడ్డిగారన్నారు.

కృష్ణానదిమీద ప్రాజెక్టుల నిర్మాణం విషయం ప్రస్తావిస్తూ "వాటన్నింటి నిర్మాణానికీ ఒకేసారి పూనుకోవాలని ఆంధ్రప్రభుత్వం ఎంతగా వాంఛిస్తున్నప్పటికీ ఆ ఖర్చు మా శక్తికి మించినది." అని సంజీవరెడ్డిగారన్నారు. నల్లమెల్లి, దామోదరం, హీరాకుడ్ పథకాల విషయంలోలాగానే ఈ విషయంలో కూడా కేంద్రప్రభుత్వం ఒక మార్గం చూపించగలదని ఆశిస్తున్నామని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

తుంగభద్ర ఆదనపు జలాన్ని ఆంధ్రలో వినియోగంలోకి తీసుకువచ్చే విషయానికి సంబంధించిన సాధకబాధకాలను గురించి ఢిల్లీలో సమాలోచనలు జరుపుతానని కూడా ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈ సందర్భంలో చెప్పారు.

దక్షిణ కొరియా ఖైదీల దృఢ నిశ్చయం

హింద్‌నగర్, డిసెంబర్ 4 : స్వదేశానికి రాగోరని దక్షిణ కొరియా ఖైదీలను మనసు తిప్పటానికి మిత్ర రాజ్యాల [illegible] ప్రయత్నం ఈ వేళ కూడా విఫలమయింది. 30 మంది ఖైదీలలో ఒక్కరయినా తిరిగి వెళ్లటానికి సమ్మతించలేదు.

విశ్వవిద్యాలయాల్లోనూ జాతి విచక్షణ: మలాన్ ప్రభుత్వ యత్నం

జోహాన్సుబర్గ్, డిసెంబరు 3: దక్షిణ ఆఫ్రికా విశ్వవిద్యాలయాల్లో కూడా జాతివిభేదాన్ని ప్రవేశపెట్టడానికి మలాన్ ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ విషయాన్ని సూక్ష్మ పరిశీలించేందుకు గాను ఈ ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది.

దక్షిణ ఆఫ్రికాలో ఒకనా ఒక స్థానిక విశ్వవిద్యాలయం తప్ప తక్కిన అన్ని విశ్వవిద్యాలయాలు శ్వేతజాతీయేతరులకు చేర్చు కుంటున్నాయి. ఇప్పుడు ఈరెక్కడి అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ జాతివిభేదాన్ని ప్రవేశపెట్టి నల్లవారికి కాని వారికి విద్యావకాశాలు లేకుండా చేయడానికి [illegible] ప్రభుత్వం ఈ కమిషన్ను నియమిస్తున్నది.

విషిన్‌స్కీకి సమన్లు!

న్యూయార్కు, డిసెంబరు 3: ఐక్య రాజ్య సమితిలో రష్యా ప్రతినిధివర్గ నాయకుడయిన విషిన్‌స్కీకి అమెరికన్ కాంగ్రెసు ఉపసంఘం ఒకటి [illegible] ఆయన హాజరుకావాలని ఆ కమిటీ విషిన్‌స్కీని కోరింది.

[illegible] విషిన్‌స్కీ అమెరికాలో [illegible] దౌత్య విధానానికి [illegible] అన్నారు.

చిత్తూరు, అనంతపురం రైతులకు విత్తనాల సప్లయికి 2 లక్షలు

కర్నూలు, డిసెంబరు 4 : చిత్తూరు, అనంతపురం జిల్లాలలోని కరువు ప్రాంతంలో రైతులకు విత్తనాల సప్లయి నిమిత్తం ఆంధ్రప్రభుత్వం రెండు లక్షల రూపాయలు, [illegible] మంజూరు చేసింది.

[illegible]

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ కార్తిక బ॥ చతుర్దశి
1953 సం॥ డిశంబరు 5 శనివారం
శు॥ చతుర్దశి ప 8-30 వినా ఉ 6-57
వర్జ్యం ప 11-11 ల 12-53 కు.
బ॥ అమావాస్య డిశంబరు 6 ఆదివారం
అ॥ అమావాస్య సా4-14వినా ప 8-23
వర్జ్యం ప 2.18 ల 3-53 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవిసేయకునికి పరాయణము
పరమధర్మపథములకెల్లన్ - (మహాభారతము)

శ్రీ విజయ సం॥ కార్తిక బ॥ చతుర్దశి
శనివారం

అమెరికా - ఇండియా

ప్రజాస్వామిక ప్రపంచానికి నాయకత్వం వహించడానికి కావలసిన అర్హతలు అమెరికాకు వున్నవి. ఆ నాయకత్వాన్ని నిర్వహించుకోవడానికి అవసరమైన శక్తి, సామర్థ్యము, సంపదకూడా పుష్కలంగా వున్నవి. అమెరికానుండి అర్థిక ప్రయోజనాలను, ఆయుధ సైనిక సహాయాన్ని పొందుతున్న రాజ్యాలేగాక, అమెరికాపై ఆధారపడవలసిన అగత్యం లేని ప్రజాస్వామిక రాజ్యాలుకూడా ఆ దేశనాయకత్వాన్ని అంగీకరించడానికి సుముఖంగానే వున్నవి. అయినా అమెరికాకు అలాంటి నాయకత్వం సంక్రమించలేదు.

ఫ్రాంక్లిన్‌రూజ్‌వెల్టు అధ్యక్షుడుగావున్న కాలంలో అమెరికా అఖిలప్రపంచ గౌరవానికి పాత్రమైంది. ప్రపంచప్రజల విశ్వాసాన్ని పొందింది. ప్రజాస్వామ్యానికి, ప్రజల స్వాతంత్ర్యానికి ప్రమాదం ఏర్పడితే, ప్రమాదానికి గురి అయిన ప్రజలను అమెరికా ఆదుకోగలదనే నమ్మకం సర్వత్రా ఏర్పడింది. ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్టు మరణానంతరం ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ మార్పుకు ప్రధానబాధ్యతను వహించవలసినవారు అమెరికా పాలకులే. రూజ్‌వెల్టు అనంతరం అధికారంలోనికి వచ్చినవారు కేవలం పాలకులే. వారు పరిపాలకులుగా లేకపోయినారు.

కమ్యూనిస్టు రాజ్యాల దురాక్రమణను నివారించగల శక్తికలిగివున్న అమెరికా అధికారులు నివారణోపాయాలను త్యజించి నిరోధక చర్యలను ఉపక్రమించారు. రష్యాసాయంతో సాధించగల విజయాలను అమెరికా ఆయుధబలాన్ని పూర్తిగా ప్రయోగించి కూడా సాధింపలేకపోయింది. ఈ యథార్థం యూరప్‌లోగాని ఆసియాలోనే ఋజువైంది. ఇండోనేషియాపై డచ్ ఆధిపత్యాన్ని, ఇండో-చైనాపై ఫ్రెంచి ఆధిపత్యాన్ని, చైనా ప్రజలపై కుమింటాంగ్ నిరంకుశత్వాన్ని నిలబెట్టడానికి అమెరికా అనుసరించిన విధానం ఫలితాలను స్వయంగా అనుభవించిన ఆసియా ప్రజలు, ప్రత్యక్షంగా చూచిన ఆసియావాసులు, అమెరికా కమ్యూనిజాన్ని ప్రతిఘటించే ప్రజాస్వామికాన్ని, ప్రజా స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తున్నదనే ప్రచారాన్ని నమ్మలేకపోయినారు. ఆసియా దేశాల్లో అమెరికానుండి అధిక సహాయాన్ని పొందింది చైనా. దానాపు అయిదు సంవత్సరాలు చైనా అమెరికా 'పోషణ'లోవున్నది. అయినా యినానాడు చైనాలో వున్నంతి 'అమెరికా ద్వేషం' మరే దేశంలోనూ లేదు. కనుకనే అమెరికా అధ్యక్షుడుగా వుంటున్న కాలంలో ఐసెనోవర్ "మనం కమ్యూనిస్టులను ప్రతిఘటించడానికి చైనాకు పంపిన ఆయుధాలన్నీ కమ్యూనిస్టులు మనలను ప్రతిఘటించడానికి ఉపయోగపడినవి" అని చెప్పుకోవలసి వచ్చింది.

చైనాలో చాంగ్‌కైషేక్‌ను, కొరియాలో సింగ్మన్‌రీని, ఇండో-చైనాలో ఫ్రాన్సును సమర్థిస్తున్నంతకాలం అమెరికా 'చిత్తశుద్ధి'లో కూడా ఆసియా ప్రజలకు నమ్మకం కలగదు.

భారత దేశం ఈ యథార్థస్థితిని అమెరికాకు తెలియజెప్పడంవల్లనే అమెరికా రాజకీయజ్ఞులు కొందరు హద్దులేని అసత్యప్రచారాన్ని ప్రారంభించారు. భారత దేశం కూడా రష్యా ఉపగ్రహ రాజ్యాలలో ఒకటి అనేవరకూ ఈ ప్రచారం వెళ్లింది. శాంతిసాధనకు భారత ప్రభుత్వం జరుపుతున్న కృషి ఫలప్రదం కావడం, ప్రపంచశాంతి ఏర్పడ్డం ఇష్టంలేనివారే ఈ ప్రచారాన్ని సాగిస్తున్నారు అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ కొన్యూఢిల్లీలో పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రజలకు భారత దేశం గురించి ఏమీ తెలియదన్నారు. అమెరికాలో జరుగుతూవున్న ప్రచారానికి ఈ అజ్ఞానమే కారణం. అయితే ఈ అజ్ఞానాన్ని తొలగించడానికి చిత్తశుద్ధితో, మనస్ఫూర్తిగా ప్రయత్నించినవారు లేరు.

భారతీయ ప్రజలలో గల అమెరికా అభిమానాన్ని తెలుసుకున్న అమెరికా రాజ్యాంగ తంత్రజ్ఞులున్నట్లు కన్పించదు. అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ భారత దేశంలో వున్నది వారంరోజులే అయినా వారు ఢిల్లీలో మొన్న గురువారం చేసిన ప్రసంగాన్నిబట్టి భారత దేశ స్వభావాన్ని కొంతవరకు గ్రహించినట్లు కన్పిస్తుంది. భారత దేశం, చైనాలోని చాంగ్‌కైషేక్ 'ప్రభుత్వాన్ని' విమర్శించిదన్నా, దక్షిణకొరియాలోని సింగ్మన్‌రీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నదన్నా, భారత ప్రభుత్వం కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నదని భావించడం ఏమాత్రం సమంజసంగాదు. చైనాలో ఏర్పడిన ప్రభుత్వాన్ని పరిగణించాలని భారత ప్రభుత్వం వాదిస్తున్నదంటే, భారత దేశం ఒక కమ్యూనిస్టు రాజ్యాన్ని వెనక వేసుకు వస్తున్నదని అభిప్రాయపడ్డం సబబుగాదు. యథార్థస్థితిని గ్రహించమనే భారత దేశం అమెరికాను ఎమితిని కోరుతున్నది. యథార్థస్థితిని గ్రహించనందున అనేక ప్రమాదాలను ఎదుర్కోవలసి వుంటుందనే భారత ప్రభుత్వం హెచ్చరిస్తున్నది.

ప్రజాస్వామికము, ప్రపంచశాంతి, ప్రజాస్వాతంత్ర్యము లలో అమెరికాకు ఎట్టి విశ్వాసం వున్నదో భారత దేశానికి అట్టి విశ్వాసమే వున్నది. అమెరికా వలెనే భారత దేశం కూడా ప్రపంచశాంతిని సాధించి ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వాతంత్ర్యాన్ని రక్షించడానికి యథాశక్తి కృషి చేస్తున్నది. ఈ విధానములలో వ్యత్యాసము వుండవచ్చును. లక్ష్యములలో భేదాలేదు. ఈ విషయాన్ని అమెరికా ఉపాధ్యక్షుడు గ్రహించినందుకు, ఇకముందు అమెరికా, భారత దేశాలు ఇప్పటికంటే ఎక్కువ సన్నిహితం కాగలవని ఆశిస్తున్నాము.

బ్యాంకింగ్ కంపెనీల బిల్లు

ప్రజాసభ ఆమోదము

న్యూఢిల్లీ, డిశంబరు 4: ప్రజాసభ వారు ఈ వేళ బ్యాంకింగ్ కంపెనీల (సవరణ) బిల్లును ఆమోదించారు. బ్యాంకుల దివాలా తీయడాన్ని శీఘ్రంగా పరిష్కరించేందుకు ఈ బిల్లు తోడ్పడుతుంది. బ్యాంకు డైరెక్టర్ల పదవులను సభ్యులు చేపట్ట వీల్లేదన్న అరవ్యాగోడన లయినవి.

బకాయిల వసూలు, పిలుపులు, కంట్రాక్టులపై ఆధారపడే డైరెక్టరుల అసలు మున్నవటి విషయమై డైరెక్టరు బాధ్యతను వహించే కాలమును పరిమితం చేయకపోవడం అన్యాయము, అధర్మము అని శ్రీ తులసీదాస్ కిలాచందు అన్నారు.

శ్రీ రఘునాథ్‌సాహు మాటలాడుతూ నిన్న సభలో ఖండించబడిన మోసగాండ్రను జాదిరులు ఏదో విధంగా తప్పించుకుంటారు. ఈ బిల్లు ఫలితంగా న్యాయశీలురు, గౌరవనీయులు, అయిన పెద్దమనుష్యులు బ్యాంకు డైరెక్టర్లుగా వుండడానికి సంకోచిస్తారు అని అన్నారు.

ఒక కంపెనీనుండి డిపాజిట్లు మరొక కంపెనీకి ప్రవహింపచేయటానికి చీకటి బజారు వ్యాపారస్థులు బ్యాంకులను యేర్పరుస్తున్నారని బొంబాయి కాంగ్రెసు సభ్యుడు జోకిమ్ అల్వా అన్నారు.

అర్థశాఖ డిప్యూటీమంత్రి శ్రీఅరుణ చంద్రగుహ మాటలాడుతూ "కొన్నింటి బాధ్యతపైమాత్రమే మేము హద్దు పెట్టలేదు. ఇతర కాలబాధ్యతలపై 12 ఏళ్లు హద్దువున్నది..." అన్నారు.

బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర

హైదరాబాద్ కాంగ్రెసువాదుల సభ తీర్మానం

హైదరాబాద్, డిశంబరు 3. సంస్థానంలోని మరాఠ్వాడా ప్రాంతాలకు చెందిన ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు ఈ వేళ ఇక్కడ సమావేశమై బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర నిర్మాణానికి నాగపూరు ఒడంబడికను బలపరచుటకు నిశ్చయించారు. హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఈ సభకు సంస్థానంలోని మరాఠీ ప్రాంతాలకు చెందిన జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులూ, కార్యదర్శులూ, శాసనసభ్యులూ, పార్లమెంటు సభ్యులూ ఇంకా ఇతర కాంగ్రెసు కార్యకర్తలూ హాజరైనారు. సంస్థాన విద్యామంత్రి దిగంబరరావు బిందూగారూ, మాజీ విద్యామంత్రి ఫూల్చంద్ గాంధీగారూ కూడా ఇందులో పాల్గొన్నారు.

నాగపూరు ఒడంబడికను బలపరుస్తూ సభవారు ఒక సుదీర్ఘమైన తీర్మానం చేశారు. ఇకమీదట భారత దేశంలో ఎక్కడైనాసరే 'నగర రాష్ట్రాలు' ఏర్పడడాన్ని సభవారు ప్రతిఘటించారు.

సభవారు గావించిన తీర్మానానికి ...

'సయాం' కవలలు

విడదీయటానికి శస్త్రచికిత్స

ప్రాచీన స్మారక చిహ్నాల బిల్లు

ఇండియా బాలలకు 500 డాలర్ల బహూకరణ

అమెరికన్ సైనికుల ఔదార్యం

భారత సేవక సమాజము

అమెరికాలో వేదాంతప్రచారం

రచన: ఫ్లాయిడ్ రాస్

ఆధ్యాత్మిక సంపదకు ఇండియా ప్రసిద్ధి. ఈ నాడు ఇండియాలోని ప్రజలకు ఆధ్యాత్మిక దృక్పథాన్ని కలిగించడానికి, విద్యావ్యాప్తి చేయడానికి విశేషమైన కృషి చేస్తున్న సంస్థలలో రామకృష్ణమిషన్ ఒకటి. శ్రీ రామకృష్ణపరమహంస, స్వామి వివేకానందుల ప్రబోధాలకు అనుగుణంగా సుశిక్షితులైన స్వాములు అధ్వర్యాన ఈ సంస్థ పనిచేస్తున్నది. ఈ సంస్థకు విదేశాలలో చాలా చోట్ల మఠాలున్నాయి. ఈ సంస్థ ఆదర్శాలు అన్ని కాలాలకు, అన్ని దేశాలకు పరిపతిగ్గవి. ...

వివేకానందస్వామి, సానఫ్రాన్సిస్కో (కాలిఫోర్నియా) లో వున్న తన మిత్రులను కొందరిని కలుసుకోవడానికి ఈ ప్రాంతాలకు ఒకసారి వచ్చారు. ఆ విధంగా వెళ్ళిన "వేదాంత సెంటరు"ను స్థాపించడానికి ఆయన పరోక్షంగా దోహదం చేసిన వారైనారు.

ఈ హాలివుడ్ సెంటరు పెరుగుదల 1936 వ సంవత్సరంవరకు ఏమీ చెప్పదగ్గంతగా లేదు ...

అవగతం చేసుకోవాలనే, "నేను నిజంగా ఎవరిని? ఈ నేను అని అంటున్నది నిజంగా ఎవరు?" ...

మొట్టమొదటి సెంటరు

హాలివుడ్ సెంటరు

అమెరికాలో జరుగుతున్న కృషి

స్వదేశానికి వెళ్ళేందుకు దక్షిణ కొరియా ఖైదీల నిరాకరణ

కమ్యూనిస్టులపై నిరసన ప్రదర్శనం

గత యుద్ధఖైదీల సమస్య

అధ్యక్షుని 69 వ జన్మదినోత్సవము

పంచాయతీల సంస్కరణ

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని స్థానిక పరిపాలన మంత్రి వివరణ

కర్నూలు, డిశంబరు 3: ఆంధ్రలోని గ్రామపంచాయతీలను ఆర్థికంగా స్వయం సంపూర్ణమైన సంస్థలుగా తీర్చి దిద్దడానికి వీలుగా పంచాయతీబోర్డుల పరిపాలనను సంస్కరించే విషయాన్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

పంచాయతీబోర్డులకు రావలసిన పన్నుల బకాయిలు ...

రాయలసీమలో బావుల నిర్మాణానికి అప్పులు

రాష్ట్ర సహకారశాఖ

ఖమ్మంమెట్టులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

చేనేత పరిశ్రమ పునరుద్ధరణ

ఉపశాంత్యాత్మకమైన చర్యలకు పార్లమెంటు సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 3: కోటాకు మించి ధోవతులు ఉత్పత్తి చేసే మిలు లపై అదనపు ఎక్సైజ్ పన్ను విధించే బిల్లుపై ఈ వేళ కూడా చర్చ జరిగింది.

ఈ వేళ చర్చలో పాల్గొన్న వారిలో చాలామంది కేవలము ఉపశాంతి కలిగించే చర్యలకు అసంతృప్తి వెల్లడించారు. చేనేతపరిశ్రమ పునరుద్ధరణకు శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

వాణిజ్యశాఖమంత్రి చర్చకు సమాధానం చెప్పుతూ ఇంతవరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల చేనేత [illegible]

[illegible]

సెకండరీవిద్యావిధానం

హైదరాబాద్ ప్రభుత్వ శ్రద్ధ

హైదరాబాదు, డిశంబరు 4: సెకండరీ విద్యా విషయంలో వృత్తివేటు కృషికి ప్రోత్సాహ మివ్వడమే ప్రభుత్వవిధానమనీ, కనుక నే ధారాళమైన గ్రాంట్లు ఇవ్వబడుతున్నవనీ హైదరాబాదు విద్యా మంత్రి దేవీసింగ్ చౌహాను గారు ఇవాళ వుదయం ద్వితీయ అఖిల హైదరాబాదు విద్యామహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

[illegible]

విదేశీ స్థావరాలలో నిర్బంధితులైన భారతీయులు

125 మంది అని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 3: మన దేశంలోని ఫ్రెంచి, పోర్చుగీసు స్థావరాలలో నిర్బంధాలకు లోనైన భారతీయుల సంఖ్య 125 అని ప్రధాని నెహ్రూ ఇవాళ రాజ్య సభలో తెలియ చేశారు.

ఫ్రెంచి స్థావరాలలో 60 మంది, పోర్చుగీసు స్థావరాలలో 65 మంది అరెస్టు చేయబడటమో, డిటెయిన్ చేయబడటమో జరిగిందట. వీరి యీ నిర్బంధాలు స్థానిక చట్టాల ననుసరించి పట్టివనీ, వారిని విడిపించడానికి భారత ప్రభుత్వం ఏమీ చేయజాలదనీ, అయితే అవసరము, ఉచితము అని తోచినప్పుడు అక్కడి మన ప్రతినిధులు తగువిధంగా వ్యవహరిస్తూనే వున్నారనీ కూడా నెహ్రూ చెప్పారు.

పాక్ ప్రధానివద్ద నుంచి నెహ్రూకు ఉత్తరం

న్యూఢిల్లీ, డిశంబరు 3: పాకిస్తాన్ హైకమీషనర్ గజ్నఫర్ అలీఖాన్ ఇవాళ పాటున ప్రధానమంత్రి నెహ్రూను సందర్శించి కొంతసేపు అయనతో మాట్లాడారు. పాక్ ప్రధాని మహమ్మదాలీవద్ద నుంచి వచ్చిన ఒక ఉత్తరాన్ని ఆయన నెహ్రూకు అందచేశారు. ఆ సందర్భంలో నే మళ్ళీ ఇవాళ నెహ్రూను సందర్శించారని తెలిసింది. ఈ ఉత్తరం కాశ్మీర్‌లో జనవాక్య నిర్వాహకుని నియామకానికి ముందు ప్రాథమిక సమస్యలను పరిష్కరించేందుకు కమిటీలను ఏర్పాటు చేయాలని ఉభయ ప్రధానులూ చేసుకొన్న ఒడంబడికకు సంబంధించిందేనని కూడా తెలిసింది.

యజమాని కార్మిక సంబంధం పోవాలి

ఉత్పత్తి హెచ్చించడానికి ఆచార్యభావే సూచన

పూర్ణియా, డిసెంబరు 3: "యజమానికీ, పనివానికీ భేదం లేకుండా [illegible]

[illegible]

మెకార్థీకి పరాభవం

[illegible]

వీరంకిలాకులో

రాజకీయ తరగతులు

[illegible]

గవర్నరు పర్యటన కార్యక్రమం వివరాలు

9 న విజయవాడలో లయోలా కళాశాల భవనాలకు శంకుస్థాపన

కర్నూలు, డిశంబరు 3: గవర్నరు సైనిక కార్యదర్శి మేజర్ నంబియార్ అంగరక్షకుడు కెప్టెన్ భగవాన్‌దాస్ గారలు వెంటరా ఆంధ్ర గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేదీగారు సతీసమేతంగా ఈ నెల 9-వ తేదీన విజయవాడ వెళతారు. అక్కడినుంచి ఈ నెల 21-వ తేదీవరకు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తారు.

కర్నూలు-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లో ప్రత్యేక సెలూన్‌లో ఏనిమిదవ తేదీ సాయంకాలం గవర్నరు శ్రీ త్రివేదిగారు ఇక్కడినుంచి బయలుదేరి [illegible] సేవాసనాజమండలికి గవర్నరు ప్రారంభోత్సవం జరుపుతారు. ఆ తరువాతి ఆ పట్టణంలోని గుజరాతీ స్కూలును చూచి, విజయవాడకు అయిదుమైళ్ల దూరంలోవున్న గుణదలలో ఆంధ్ర లయోలా కాలేజీకి శంకుస్థాపనోత్సవం జరుపుతారు. ఈ నెల 10-వ తేదీన విజయవాడనుంచి బయలుదేరి ఆనాటి మధ్యాహ్నానికి వాల్తేరు చేరుకొంటారు. 11-వ తేదీన వాల్తేరులో కింగ్ జార్జి ఆస్పత్రినీ, విశాఖపట్టణం నౌకాశ్రయాన్నీ, హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రాన్నీ గవర్నరు చూస్తారు. ఆ తరువాతి విశాఖపట్టణం పురపాలక సంఘంవారూ విశాఖజిల్లా బోర్డువారూ సమర్పించే సన్మానపత్రాలను అందు కొంటారు. 12వ తేదీ వుదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం చూచి, ఆనాటి సాయంకాలం స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

15వ తేదీన గవర్నరు అరకువాలీకి వెళతారు. అక్కడి కాలనీ, మలేరియా నిరోధక పరిశోధనాలయాన్ని ప్రభుత్వఆస్పత్రిని ప్రాథమిక పాఠశాలలు మొదలైన వాటిని గవర్నరు తనిఖీ చేస్తారు. ఒరిస్సా సరిహద్దులు దాటివెళ్లి అక్కడి కొండజాతుల వారిని గవర్నరు చూస్తారు. మాచ్‌ఖండ్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు చెందిన అలాకుడ్ డామును గవర్నరు తనిఖీ చేస్తారు. 16వ తేదీన గవర్నరు మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ప్రాంతాన్ని తనిఖీ చేస్తారు. ఆనాటి సాయంకాలం శ్రీకాకుళంజిల్లాలోని బొబ్బిలికి వెళతారు. 16వ తేదీ బొబ్బిలి క్షయవ్యాధి నివారణ కేంద్రాన్నీ, సంస్థానానికి చెందిన ఆస్పత్రినీ గవర్నరు చూస్తారు. ఆనాటి మధ్యాహ్నం రామకృష్ణాపురం అదర్శ [illegible]

[illegible]

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి పథకం

మంత్రి పట్టాభిరామారావుగారి వివరణ

పరిశ్రమలశాఖకు ప్రత్యేక డైరెక్టర్ను నియమించడానికి నిశ్చయం

మద్రాసు, డిసెంబరు 4: "ఆంధ్రదేశంలో ఖనిజములు, పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి సత్వరచర్య తీసుకోవలసి ఉన్నది. ఎక్కడెక్కడ ఏఏ ఖనిజములు ఉన్నవో శనుక్కొని అవి [illegible]

[illegible]

మద్యనిషేధమంత్రిపై కోర్టు ధిక్కారనేరం

తోసివేసిన హైకోర్టు తీర్పు

[illegible]

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 3: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు రేపు యిక్కడికి వస్తున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ న్యాయకోవిద పట్టం పుచ్చుకొనడానికి ముఖ్యంగా ఆయన యిక్కడికి వస్తున్నారు. ఈ పట్ట ప్రదానసభలో ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ ఉపన్యసిస్తారు.

కార్యాంతరాలవల్ల ఆచారిగారు 8, 9 తేదీలనుంచే కాంగ్రెసు కార్యవర్గ సభలో పాల్గొనలేరు. పార్లమెంటుసభ జరుగుతున్నప్పుడు ఆయన యిక్కడికి వచ్చి వుండడంవల్ల కాంగ్రెసు కట్టుబాట్లనుగూర్చి, ఇతర విషయాలను గూర్చి చర్చించడానికి వర్కింగ్ కమిటీసభను సమావేశపరచడం [illegible]

[illegible]

ఆంధ్ర వాణిజ్యసంఘం

[illegible]

మంత్రి సంజీవయ్యగారు

[illegible]

ఆరికమంత్రి ఢిల్లీ కార్యక్రమం రద్దు

[illegible]

రాష్ట్రవార్తలు

విజయవాడ

విజయవాడ ఇంచిపేటలోని డా॥ పట్టాభి గ్రంథాలయంవద్ద మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 74వ జన్మదినోత్సవము అతివైభవముగా జరుపబడినది.

మధ్యాహ్నము 1000 మందికిపైగా బీదలకు, సాధులకు, శ్రీ బాలరాజు మూర్తిగారి అధ్యక్షతన అన్నదానము జరిగినది. తరువాత బాలరాజు మూర్తిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీ అన్నవరపు సుబ్బారావు సుప్తా, చింతా సుర్యారావు (పట్టణ కాంగ్రెసు సహాయ కార్యదర్శి) చింతపల్లి కృష్ణమూర్తి, [illegible]

[illegible]

నూగట్లు

[illegible]

హిందూపురం

[illegible]

మురమళ్ల

[illegible]

బందరు

[illegible]

బెజవాడలో గుడ్డుబండి ప్రమాదం

[illegible]

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్

ఇండియాపై బెల్జియం పైచేయి

పెర్త్ (పశ్చిమఆస్ట్రేలియా), డిసెంబర్ 3: నేడిక్కడ ప్రారంభమయిన అంతర్జాతీ డేవిస్‌కప్ టెన్నిస్ ఇంటర్ జోన్ పోటీలలో బెల్జియం ఇండియా మీద రెండుపోటీలలో గెలిచింది. ఇండియాకు ఒక్క గెలుపు కూడా లేదు.

ఇండియా తరపున కుమార్ మిశ్రా, ఆర్. కృష్ణన్‌లు నాగరీచు వచ్చారు. సింగిల్సులో మిశ్రాను బెల్జియం ప్రతినిధి ఫిలిప్ వాషర్ ఓడించారు [illegible]

[illegible]

ఇండియా-కామన్వెల్తు 2.వ టెస్టు

[illegible]

వరంగల్‌లో రఫీక్ మెమోరియల్ పోటీలు

[illegible]

భారత స్పోర్ట్స్ అండ్ గైడ్సు శిక్షణ కేంద్రం

[illegible]

504 పరుగులకు కామన్వెల్తు డిక్లేర్

[illegible]

ఇండియాలో చేరికకు కాశ్మీర్ పరిషత్తు ఆమోదించే అవకాశం

— బక్షీ సూచన

శ్రీనగర్, డిశంబరు 3: కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు [illegible] ఆమోదిస్తుందని [illegible] ప్రధాని బక్షీగులాం మహ్మద్ [illegible]

ఇండియాలో కాశ్మీరు [illegible] కోయుండి. ఇక [illegible] అన్నారు.

కడప జిల్లా ఖనిజ పరిశ్రమల ప్రాంతాలలో గవర్నరు పర్యటన

రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలపట్ల శ్రీ త్రివేదీ శ్రద్ధ

(స్వకీయ విలేఖరి)

కడప, డిసెంబరు 2: ఆంధ్రప్రజల ఇబ్బందుల పట్ల గవర్నరు శ్రీ త్రివేదీగారు చాలా సానుభూతి కలవారని, వారిమాటలలో, ఆంధ్ర రాష్ట్రం ముఖ్యంగా వెనుకబడి ఉన్న రాయలసీమ చాలా అభివృద్ధి కాగలదని, కడప జిల్లా ప్రజలలో గట్టి విశ్వాసం ఏర్పడింది.

గవర్నరు శ్రీ త్రివేదిగారు, ఆంతరంగిక కార్యదర్శి శ్రీ సుందరం, కలెక్టరు పి. డి. వేమన్నగారలు వెంటరా, యీ ఉదయం పులివెందల తాలూకాలో గనులున్న ప్రాంతాల్లో పర్యటించారు. వారు బయలుదేరినప్పటినుంచి రోడ్డుకిరువైపులా ఉన్న గ్రామాలు స్వాగతం తెలిపే ఆర్చిలతో, తోరణాలతో చక్కగా అలంకరింపబడినవి. కొప్పర్తి, ఎల్లటూరు గ్రామాల ప్రజలు, గవర్నరు శ్రీ త్రివేదిగారికి పూలమాలలు వేశారు.

చాబాలి ఇనుపగనులవద్ద జిల్లా గనుల సిండికేట్ మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఆర్. ఎన్. కొడియా, గవర్నరు శ్రీ త్రివేదిగారికి పూలమాలలు వేశారు.


గవర్నరు త్రివేదిగారు అడిగిన వివిధ ...

స్కూలు భవనం పూర్తి చేయడానికి ధనసహాయం ఇప్పించాలని, గూడా కోరారు. శ్రీ త్రివేదిగారు స్వాగతపత్రానికి సమాధానం చెబుతూ, తాను వెళ్లిన చోటల్లా, ప్రజలు యిదేవిధంగా తమ సాధక-బాధకాలను వివరువు చెప్తున్నారని, గ్రామాలలోని ప్రజలను వారి అవసరాలను అర్థం చేసుకొనడానికి తాను ప్రయత్నిస్తున్నానని అన్నారు.

స్వాగతపత్రంలో పేర్కొనిన ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించేందుకు విధిగా కొంతకాలం పడుతుందని, ఆంధ్రప్రభుత్వము భారతప్రభుత్వము, యీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం గురించే యోచిస్తున్నవని గవర్నరు చెప్పారు.

స్కూలుభవనం విషయం ప్రస్తావిస్తూ ప్రజలే స్వయంగా డబ్బు ప్రోగుచేసి భవన నిర్మాణానికి పూనుకొన్నారు. గాబట్టి, ఎన్ని యిబ్బందులువచ్చినా లెక్కచేయక ప్రజలే ఆ భవనాన్ని పూర్తిచేయడానికి కృషి చేయాలని సలహా యిచ్చారు.

"ఈ ప్రాంతం, ఖనిజ ...



బొంబాయిలో స్టాన్వాక్ నూనెశుద్ధి కర్మాగారంలో నూనెశుద్ధి విద్యయందు శిక్షణపొంది ఉన్నతవిద్యకై అమెరికాకు పయనం కట్టిన భారతీయ విద్యార్థులు. తెల్ల దుస్తులతో ఉన్నవారు ఆ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ విల్లియమ్సు.

నూనె పరిశ్రమలో శిక్షణకు అమెరికాకు వెడుతున్న భారతీయులు

బొంబాయి, డిసెంబరు 2: అమెరికాలో నూనెశుద్ధి లేబరేటరీలలో శిక్షణ పొందటానికి ఇండియా స్టాండర్డు వాక్యూమ్ కంపెనీ గాన్ దేవ్, వి. ఎస్. కెన్రా, ఎ. వి. కైమాల్‌ను పంపుతోంది. దేవ్ ఇదివరకు కేంద్రప్రకృతి సంపద పరిశోధన శాఖలో పనిచేశారు. మిగిలినవారిద్దరూ మధ్యప్రాచ్యంలో ఒక అంతర్జాతీయ నూనె కంపెనీలో అసిస్టెంటు కెమిస్టులుగా పనిచేశారు. యీ కంపెనీ వీరితో కలిపి మొత్తం 31 మందిని అమెరికాకు ఉన్నత విద్యకు పంపింది.

అయిదు నెలలు అమెరికాలో పర్యటించి, తిరిగి గానె వీ స్టాన్వాక్ బొంబాయి రిఫైనరీలో ప్రవేశిస్తారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ

రాజ్యసభలో ప్రశ్నలకు కట్జూ జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 2: ఇవ్వాళ రాజ్యసభలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించివచ్చిన రెండు ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా హోంమంత్రి కట్జూ నియమింపబడబోయే అఖిలభారత కమీషన్ సిఫార్సులు వచ్చేవరకూ వేచివుండవలసిందని చెప్పారు.

ఒక ప్రశ్నను రాజస్థాన్ సభ్యులొకరు వేశారు. ఆయన అడిగిందేమిటంటే ప్రస్తుతం శిరోహిసంస్థానానికి చెందిన అబూపర్వతం తప్పరిపర ప్రాంతాలను రాజస్థానను చేర్చడానికి ఏమైనా చర్యలు తీసికొన్నారా అని. రెండో ప్రశ్నను ఒరిస్సా సభ్యులొకరు అడిగారు. ఆయన అడిగిందేమిటంటే, బీహారులోని సెరాయ్ కెల్లా, ఖార్సావన్ లలోని చాలామంది ప్రజలు ఒరిస్సాను అధికార భాషగా గుర్తించమని కోరుతున్నారు కదా, అందు కేమైనా చర్య తీసుకొంటున్నారా అని.

ప్రభుత్వవాగ్దానాలు - ఆచరణ

పరిశీలనకు ఉపసంఘం

న్యూఢిల్లీ, డిసెంబరు 2: కొత్త నిబంధనలననుసరించి ఏర్పడవలసిన మూడుకమిటీల సభ్యులను ప్రజాసభ స్పీకరు ఈవేళ నియమించారు.

ఇందులో ఒకకమిటీ ప్రభుత్వంవారు సభాముఖమున చేసిన వాగ్దానాలను యెంతవరకు ఆచరణలో పెట్టారు? అనేవిషయాన్ని పరిశీలిస్తుంది. ఈ కమిటీకి శ్రీమతి సుచేతాకృపలానీ ...

బ్రిటిష్ గయానా సమస్య

ప్రజాసభలో ప్రశ్నలకు ప్రధాని ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, డిసెంబరు 2: ఇవ్వాళ ప్రజాసభలో భారత ప్రభుత్వం బ్రిటిషు గయానా సమస్యను స్వపరిపాలనలేని ప్రాంతాల తాలూకు సమితి ధర్మకర్తృత్వ మండలిలో చర్చకు తెస్తుందా అని ప్రధాన మంత్రిని ప్రశ్నించారు.

ఈ విషయం ఆలోచనలో వున్నదని ఆయన అన్నారు.

దానిపై కొందరుసభ్యులు పదేపదే ప్రధానిలేచి ఇట్లా అన్నారు: ఇదికొందరు సభ్యులకు నవ్వులాటగా కనబడటం విచారకరం. ఇదిచాలాతీవ్రమైన విషయం. అక్కడ పరిస్థితులు చాలా తీవ్రంగావున్నాయి. భారత ప్రభుత్వం ఫలితం యేమీ లేకుండా బాధ్యతారహితంగా ఏదో ఒకటి చెప్పడం మంచిది కాదు.

దీనికిముందు పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ ఒకప్రశ్నకు జవాబుగా 1951 లో వేసిన లెక్కల ప్రకారం బ్రి. గయానా మొత్తం జనాభా 487 వేలలో 1,97,696మంది భారతీయ సంతతివారనీ అక్కడున్న జాతులలో ఈజాతివారే అందరికన్నా ఎక్కువమంది అనీ, వీరితర్వాత ఆఫ్రికన్లువస్తారనీ చెప్పారు.

నైతికార్థిక సహాయం

అలహాబాద్, డిసెంబరు 2: భారతదేశం తమకు నైతికసహాయమే కాక ఆర్థికసహాయం కూడా చేయాలని బ్రిటిషు గయానా నాయకుడు డాక్టరు చెడ్డీజగన్ ఇవ్వాళ ఇక్కడ అన్నారు. తమ చరిత్రలో ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో భారతదేశమే తమకు దారిచూపించగలదని ఎంచుతున్నామన్నారు.

జగన్ తమ సహచరుడు బరన్హాంతో నేడు ఇక్కడికి వచ్చారు. అమృతబజార్ పత్రిక స్థానిక కార్యాలయంలో వారి గౌరవార్థం జరిగిన సత్కారసభలో ఆయన ఈ అభిప్రాయం వెల్లడించారు:

'లీడర్' పత్రికా కార్యాలయంలో జరిగిన మరో సత్కారసభలో తమ పోరాటం వలసప్రాంతాల విముక్తికై జరిగే అంతర్జాతీయ ఉద్యమంలో భాగమేనన్నారు. అందుచేత సామ్రాజ్యవాదంపై ప్రసంగంలోని సర్వజనులూ పసైక్యపోరాటం జరపడం సముచితమన్నారు.

ఢిల్లీలో అడిటర్ జనరల్ భవంతి నిర్మాణం

భారతప్రభుత్వ నిర్ణయము

న్యూఢిల్లీ, డిసెంబరు 2: ఢిల్లీ నుంచి ప్రభుత్వ కార్యాలయాలను తరలించే విషయమై యింకా నిర్ణయం ...

ధర్మాసుపత్రి సౌకర్యాలు

జొగ్గు ఉపయోగం, అమ్మకం

రాసుక్రమమైన సంస్థ నియమించాలి సంఘం

బట్టల సరఫరాల ప్రోత్సాహక సంఘం

చేనేత పారిశ్రామికుల దుస్థితికి ఆంధ్ర ప్రభుత్వాందోళన

వెంటనే చేయగల సహాయంపై అధికార వర్గాల చర్చలు

రిజర్వు బ్యాంకునుంచి అప్పు తీసుకోవడానికి ఆలోచన

మద్రాసు, డిసెంబరు 3: ఆంధ్ర ప్రభుత్వంవారు చేనేత పారిశ్రామికుల సమస్యను పరిష్కారం చేయడానికి కంకణం కట్టుకున్నారనీ, సహకార సంఘాల రిజిస్ట్రారు ఈ సందర్భంలో తయారుచేసిన ప్రణాళిక ననుసరించి తక్షణం చర్య తీసుకుంటున్నారనీ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలుస్తోంది.

చెన్న రాష్ట్రంలో వున్న 8 లక్షల మగ్గాల్లో ఆంధ్రరాష్ట్రంలో దాదాపు రెండులక్షల డెబ్బై వేలమగ్గాలు ఉన్నవనీ, ఇందులో లక్షా ఎనిమిది వేలు సహకార ...

అనగా అది మొత్తంలో సుమారు 100-కి 32 వంతు అయినది. ఈ కోటాయింపు పదివేల మగ్గాలు లెక్కలలో ఇటుఇటు మారినట్లు చెబుతున్నారు. లెక్కలు సరిచూసినట్లయితే ఆంధ్రరాష్ట్రం వాటాకు 37% రావలసి ఉన్నది. అనగా ఇంకొక రూ. 9 లక్షలు రావలసి ఉన్నది. ఈ లెక్కలు సరిచూసి ఈ మొత్తాన్ని ఆంధ్రరాష్ట్రానికి న్యాయంగా ఇప్పించాలని ఆంధ్ర ప్రభుత్వంవారు కోరుతున్నారు. ఇదిగాక ఇందుకు సంబంధించిన మరో ఖాతాను అయిదారు లక్షలు ఆంధ్ర ప్రభుత్వం తమకు వస్తోంది.

ఈ రు. 59 లక్షలతో చేనేతవారి సమస్యను కొంతవరకు వెంటనే పరిష్కారం చేయగలమని ప్రభుత్వంవారు తలుస్తున్నారు. చేనేతవారు సత్యాగ్రహం మున్నగుపద్ధతుల విరమించి, సహకార మార్గాన తమతో సహకరించవలసిందిగా చేనేత ప్రతినిధులను ప్రభుత్వంవారు కోరుతున్నారు.

ప్రభుత్వ ప్రణాళికప్రకారం వెంటనే ఉన్న నిల్వలను తీసుకొని సహకార విక్రయసంఘాలద్వారా విడుదల చేసి చేనేతవారు వృత్తిని సాగించుకోవడానికి తగుద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వగలరు. అదీగాక హాంగ్ కాంగ్, రంగూన్, సింగపూరు, కొలంబోలలో చేనేతసరుకు విడుదలగావడానికి కేంద్రప్రభుత్వం తగువిర్పాట్లు చేస్తున్నది. సంక్రాంతిపండుగ దగ్గిరకు వస్తున్నందున ఈసరుకు విడుదలగూడ త్వరితంగా జరిగి చేనేతవారికి సహాయము వనగూడగలదనీ తమ ప్రణాళిక ఫలించగలదనీ ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు.

మద్రాసులోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు

నెల్లూరుకు తరలించాలని ప్రభుత్వానికి సూచన

కర్నూలు, డిసెంబరు 2: ప్రస్తుతం మద్రాసులో వుంటున్న ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను త్వరగా-వీలైతే డిసెంబరు 15వ తేదీనాటికి నెల్లూరుకు తరలించవలసిందిగా షెడ్యూల్డ్ తరగతుల ఫెడరేషన్‌కు చెందిన శాసనసభ్యుడు ఎస్. వేమయ్యగారు ఆంధ్రప్రభుత్వానికి సూచిస్తున్నారు. ఈవేళ ఆయనచేసిన ప్రకటనలో యిలావున్నది.

"ప్రస్తుతం మద్రాసులో వుంటున్న ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలను ఆంధ్రప్రాంతంలోకి తరలించకపోవడంవల్ల ఆంధ్రులలో అనేక అనవసర భయాందోళనలు ఎక్కువవుతున్నాయి. కొన్నిప్రభుత్వ కార్యాలయాలకు సరిపోయేభవనాలు నెల్లూరులో వున్నాయి. భవనాలను ప్రభుత్వానికి ఇవ్వడానికి కొంతమంది ఉదారులు సిద్ధంగావున్నారు. నెల్లూరుజిల్లా ...

కర్నూలులో అగ్ని ప్రమాదం

ఆరుద్రా దర్శనం ఉత్సవం

ప్రొ॥ శిబన్లాల్ సాక్సెనా విడుదలకు సుప్రీంకోర్టు ఉత్తరువు

న్యూఢిల్లీ, డిసెంబరు 3: కార్మికోద్యమ నాయకుడూ, పార్లమెంటు మాజీ సభ్యుడూ అయిన ప్రొ॥ శిబన్లాల్ సాక్సెనాగారిని డిటెన్షన్‌నుంచి విడుదలచేయాలని సుప్రీంకోర్టు నేడు ఉత్తరువుచేసింది. గోరఖపూరు జిల్లా, రైతుల తిరుగుబాటు సందర్భంలో, 1953 జనవరి 5వ తేదీనుండి డిటెన్షన్‌లో ఉంచుతూ యు. పి. ప్రభుత్వం చేసిన ఉత్తరువు చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు నిర్ణయించింది.

కలకత్తాలో నెహ్రూ కార్యక్రమము

కలకత్తా, డిసెంబరు 2: ప్రధాని పండిత నెహ్రూ డిసెంబరు 13న యిక్కడికి వస్తారు. ఆనాడే బ్రిగేడ్ పెరేడు మైదానంలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

డిసెంబరు 14న బేహాలాలో వున్న మర్కంటైల్ మెరీన్ ఇంజనీరింగ్ స్కూలు నూతనభవనాన్ని ప్రారంభిస్తారు. తరువాత వాణిజ్యమండలి వార్షిక సభలో ఉపన్యసిస్తారు.

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను (లెక్కల కార్యాలయం) తనిఖీ చేసి 15న ఢిల్లీ తిరిగి వెళ్లుతారు.

ప్రభుత్వానికి ట్రాంవే కంపెనీ బాకీ

ఆస్తి జప్తుకు అనుమతి నిరాకరణ

మదరాసు, డిసెంబరు 3: మదరాసు ప్రభుత్వం ట్రాంవే కంపెనీవారు తమకు బాకీయున్న విద్యుచ్ఛక్తిపన్ను మొత్తం రు. 926186 లను రాబట్టుకొనేందుకు హైకోర్టులో దాఖలుచేసియున్న దావాయందు కంపెనీ ఆస్తులను జప్తు చేయుటకు తీర్పుముందర ఉత్తరువు ఇవ్వాలని కోరుతూ వేసిన దరఖాస్తును జస్టిస్ చంద్రారెడ్డిగారు నిన్న త్రోసివేశారు. కంపెనీ రిసీవరు మదరాసుప్రభుత్వాన్ని మోసగించాలనే తలంపుతో కంపెనీ ఆస్తులను విక్రయించివేస్తాడని నమ్మటానికి తగిన ఆధారములు పిటీషనరు చూపలేనందున జప్తు ఉత్తరువు చేయలేమని అసలు దావా విచారణ 1954 జనవరి 11వ తేదీ జరిగేలాగున నిర్ణయిస్తూ జస్టిస్ చంద్రారెడ్డిగారు తీర్పుయిచ్చారు.

ఆంధ్రా పాలిటెక్నిక్ అభివృద్ధి

పరిశ్రమలశాఖ డైరెక్టరుకు ప్రిన్సిపాల్ సూచనలు

కాకినాడ, నవంబరు 30: పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యనాయుడుగారు యిచ్చటకు 28వ తేదీన వచ్చారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు యం. వి. గోపాలరావు; ఆంధ్రా పాలిటెక్నిక్ ప్రిన్సిపాలు పి. వి. ఆర్. మూర్తిగార్లు వారికి స్టేషను వద్ద స్వాగతమిచ్చారు.

మధ్యాహ్నం శ్రీ నాయుడుగారు గోపాలరావుగారితోను, యం. బాపినీడు గారితోను గోటపుబావుల సహకార సంఘాలు, గృహ పరిశ్రమల అభివృద్ధి (ప్రాజెక్టుప్రాంతంలో) విషయమై చర్చలు జరిపారు. పిదప శ్రీ మూర్తిగారు ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలను డైరక్టరుగారికి చూపించారు. పాలిటెక్నిక్‌లో కొత్త కోర్సులు ప్రారంభించాలనీ, కేరళ పాలిటెక్నిక్ ననుసరించి అభివృద్ధి పరచాలనీ ...

శ్రీ బి. యస్. రావుకు ఆంధ్ర గవర్నరు జోహార్లు

నిర్ణీతధరలకు మించి బియ్యం అమ్మిన నేరం

కేసు కొట్టివేస్తూ భీమవరం మేజిస్ట్రేటు తీర్పు

భీమవరం, డిశెంబరు 1: శ్రీ ఎన్. సత్యనారాయణమూర్తి, అయన కుమారుడు శ్రీ ... అను వ్యక్తులపై భీమవరం పోలీసువారు అవసర వస్తువుల ధరల చట్టం ప్రకారం పెట్టిన రెండు కేసులను కొట్టివేస్తూ స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఎస్. జయానందంగారు తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ వారి కథనమిది:

15-8-1951న పోలీస్ ఇన్స్పెక్టరు శ్రీ శ్రీ ... గారు పాలకు బస్తాల బియ్యం కొనమని ఒక మనిషి ద్వారా పెరమార్గింపబడిన వారి వద్దకు 125 రూపాయల కరెన్సీ నోట్లు పంపించారు. పెరమార్గింపబడిన వారిలో రెండవ వ్యక్తి పాలకు బస్తాల మేలిరకం పోలీస్ బియ్యం కంట్రోలు ధర కంటె ఎక్కువ ధరకు అనగా 124 రూపాయలకు అమ్మాడు.

ఆ తరువాత పోలీసువారు మధ్యవర్తులను వెంటబెట్టుకొని పై పేర్కొనబడినవారిలో రెండవ వ్యక్తిని సోదా చేయగా అయనవద్ద దొరికిన 176 రూపాయలలో ... 125 రూపాయలు ... పంపించిన కరెన్సీ నోట్లున్నాయని పమ గంగా రుజువు చేయలేక పోయారు కనుకనూ, కోర్టులో హాజరు పెట్టబడిన నోట్లలో పోలీసువారు మధ్యవర్తి ద్వారా పంపించామని చెబుతున్న నోట్లలో రెండు అయిదు రూపాయల నోట్లకు బదులు ఒక పది రూపాయల నోటు ఒక అయిదు రూపాయలనోటు ఉన్నాయి కనుకనూ, పోలీసువారు స్వాధీనం చేసుకొన్నామని చెబుతున్న బియ్యాన్ని కోర్టులో హాజరు పెట్టలేదు కనుకనూ ప్రాసిక్యూషన్ వారు పైన పేర్కొనబడిన ఇద్దరిమీద ఏ కేసూ రుజువు చెయ్యలేకపోయారనీ తీర్పు చెప్పారు. వారిద్దరూ నిర్దోషులని విడిచిపెట్టారు.

ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు, పెరమార్గింపబడినవారి తరఫున ఎన్. గున్నేశ్వరరావుగారూ యీ కేసులో పనిచేశారు. (స్వ. వి.)

విజయవాడ స్టేషన్లో గూడ్సు రైళ్ళ ఢీ

రైళ్ళ రాకపోకలకు అవరోధం

విజయవాడ, డిశెంబరు 4: సెంట్రల్ రైల్వేనుంచి వచ్చే గూడ్సు బండి, విజయవాడ స్టేషన్కు 100 గజాల దూరంలో, మరో గూడ్సు బండికి ఢీకొన్నది. ఈ ప్రమాదం నిన్న అర్ధరాత్రి సమయాన జరిగింది ఇందువల్ల, రైలు మార్గానికి అవరోధం ఏర్పడింది. 50 గజాలమేర రైలుమార్గం పూర్తిగా చెడిపోయింది. రెండు వాగ...

పులిచెర్వుపాళెం ఎస్టేట్ రైతుల ఇబ్బందులు

కలెక్టరుకు విజ్ఞాపన

చిత్తూరు, డిశెంబరు 1: ఈరోజు ఈ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగారు, శ్రీ ఎల్. సుందరరాజఅయ్యంగారు, చంద్రగిరి తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ వి. మునస్వామినాయుడుగారు, మంగళంపేట శ్రీ ... చంద్రారెడ్డిగారు చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ ... గారిని కలిసి ... బారం జల్లి జమీలను, ఇనాములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది మొదలు అయా జమీలలోని రైతులు నానావిధ కష్టాలపా లౌతున్నారని ఆ కష్టాలనువారించి రైతులకు తగుసహాయం కల్పించవలెనని విన్నవించారు.

ఈ సందర్భమున నవంబరు 20 తేదీ పులిచెర్లపాళెం ఎస్టేటు రైతు కాంగ్రెసు మహాసభలో ఆమోదించబడిన తీర్మానాలను కలెక్టరుగారికి అందజేశారు.

అన్నిటిని సావధానంగా పరిశీలించి చూచి ప్రభుత్వమునకు నివేదించి ...

పులిచెర్వుపాళెంలో ఎస్టేటుపోరంబోకులలోని బండలను ఎస్టేటు మేనేజరు గారు వేలంవేసే, సర్టిఫికెట్టున్న వారికి మాత్రమే రాళ్ళుతీసుకోనిపోవుటకు అనుమతియిస్తున్నందున రైతులు గృహోపకరణముల, వ్యవసాయ పనులను రాళ్ళులేక చాలాయిబ్బంది పడుతున్నారు గనక, రాళ్ళను మాఫీపర్మిట్లు యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతు తీర్మానించారు.

నందికొండ ప్రాజెక్టు

బర్మా ఆంధ్రుల విజ్ఞప్తి

రంగూన్, నవంబరు 30: నందికొండప్రాజెక్టు నిర్మాణావశ్యకతను ఆంధ్రప్రభుత్వ దృష్టికి తెచ్చేనిమిత్తం ఈ నెల 21 వ తేదీ శనివారం సాయంత్రం, రంగూన్ లూయీ వీధిలో ఆంధ్ర యువజన సమితి భవనంలో శ్రీ కోరాడ అధ్యక్షతక్రింద సభ జరుపబడింది. నందికొండప్రాజెక్టును ఖోస్లా కమిటీ శిఫార్సుల ప్రకారం నిర్మించాలని, అలా నిర్మించినప్పుడే నెల్లూరు జిల్లాలోని దర్శిపొదిలి కనిగిరి ఉదయగిరి తాలూకాల ప్రజలకు లాభకరంగా ఉంటుందని, అందుకు హైలెవల్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని అధ్యక్షులు సూర్యనారాయణగారన్నారు.

కొల్లా సీతయ్యగారు, పీడతల వెంకట్రామయ్య, పాబోలు వెంకట...

ఆసియాదేశాలలో పత్రికల వివరాలకు అమెరికా కాంగ్రెస్ గ్రంథాలయం పూనిక

సభలు-సమావేశాలు

గోదావరి వరదబాధితులకు రామకృష్ణమిషన్ సేవ

[స్వకీయ విలేఖరి]

అమలాపురం, డిశెంబరు 3: తూర్పుగోదావరి జిల్లాలో గోదావరి వరదబాధితులకు, రామకృష్ణమిషన్ సేవా కార్యక్రమమును నిర్వహిస్తున్న శ్రీ స్వామి సర్వగతానంద ... వారం నాడు మిషన్ కార్యకర్తలను ... ఆంధ్రకార ప్రముఖులను ... సభా వేదికపై ... వరదబాధితులకు రామకృష్ణమిషన్ చేసిన సహాయ కార్యక్రమాన్ని వివరించారు.

ఈ సభా వేదికపై జిల్లాకలెక్టరు శ్రీ హెచ్. సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జిల్లా ... వి. వి. నారాయణరావు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎస్. ... మున్సిపల్ చైర్మన్ ... కృష్ణమూర్తి, ... సొంటు ... రామచంద్ర ...

... 39100 కుటుంబాలకు వస్త్రములు, 450 కుటుంబాలకు వంట పాత్రలు, 800 కుటుంబాలకు పడకలు, 22 వేలమంది విద్యార్థులకు పలకలు పుస్తకాలు ఇవ్వబడినవని స్వామిజీ చెప్పారు.

తాత్కాలిక సహాయ కార్యక్రమం ముగింపులో విరమించి, పాఠశాల భవనాలు నిర్మించడం ద్వారా శాశ్వత సహాయ కార్యక్రమాలను రామకృష్ణమిషన్ చేపట్టదలచినట్లు స్వామీజీ వెల్లడించారు.

అభాగ్యులకు సేవ చేయుటలో, భారతదేశంలో, మరి ఏ ప్రాంతంలో కూడా కన్పించనంతటి ఉత్సాహం యిక్కడి ప్రజలలో కన్పించిందని, వరదబాధితుల సహాయ కార్యక్రమంలో, ప్రజలు ముందుకు వచ్చి రామకృష్ణమిషన్తో సహకరించినందుకు మిషన్ తరఫున కృతజ్ఞత తెలుపుతున్నానని స్వామీజీ అన్నారు. కార్యకర్తల తరఫున, ప్రజల తరఫున జిల్లా కలెక్టరుగారు స్వామీజీకి వందనాలు తెలిపారు. మానవసేవే పరమార్థంగా పెట్టుకొనిన స్వామీజీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టరు గారన్నారు.

శ్రీ ఎ. సి. హెచ్. సుబ్రహ్మణ్యంగారు వందనాలు తెలిపారు. వరదబాధిత సేవకులకు యిల్లు యిచ్చి సహాయపడిన శ్రీ మంగళంపల్లి లక్ష్మీనారాయణశాస్త్రిగారిని సభికులు అభినందించారు. (స్వ. వి.)

విశాలాంధ్ర ఉద్యమం

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి విజ్ఞప్తి

కర్నూలు, డిశెంబరు 3: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిలా ప్రకటిస్తున్నారు.

ఆంధ్రప్రజను ఆవేశాలలో ముంచెత్తి వేసిన రాజధాని సమస్యపై వాదవివాదాలు తాత్కాలికంగా సెలవు తీసుకొనడం న్యాయం. ప్రతివారు యిదో ఒక కేంద్రాన్ని సాధించే వీరులుగా ... కర్నూలు రాజధానిని తాత్కాలికంగా స్థిరం చేయడంలో ప్రతివారు ఉదార హృదయంతో ...

... నాడులో, బళ్ళారిలో నున్న ఆంధ్ర ప్రజలను ఈ విశాలాంధ్ర ఉద్యమంలోకి తీసికొని రావలసివుంది. సాహిత్యరంగంలో, ఆర్థికరంగంలో, సంస్కృతీరంగంలో, రాజకీయరంగంలో కేంద్రీకృత సాధ్వర్తి ... కొరకుండా విశాలాశయంతో, విశాల హృదయంతో నాలుగుపట్ల ఆంధ్రులను కలిపి, విశాలాంధ్ర సాధించగల ఉద్యమాన్ని వెంటనే నిర్వహించుట ప్రతి ఆంధ్రుని కర్తవ్యం. అందుకు ఎవరికి వారు కొరకుండా, ఒక ఐక్య ఉద్యమం నిర్వహించుటకు సాగుదాం.

కృష్ణాజిల్లా వ్యవసాయ, గృహ పరిశ్రమల ప్రదర్శనము

బందరు, డిశంబరు 2: కృష్ణాజిల్లా కళా, వ్యవసాయ, గృహపరిశ్రమల ప్రదర్శనము సందర్భమున యేర్పడిన కమిటీ సమావేశం మొన్న సాయంకాలము స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో కలెక్టరు శ్రీ జి. రామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. ప్రదర్శనము 1954 సం॥ము జనవరి రెండవ భాగములో జర్పుటకు నిర్ణయించబడెను. ఈ సందర్భమున జి. రామిరెడ్డిగారు అధ్య...

బి. యన్. రావు మృతికి వరంగల్లు మున్సిపాల్టీ సంతాపం

వరంగల్లు, డిశంబరు 3: నవంబరు 30 తేదీ ఈ నెల 1 తేది వరుసగా సమావేశములు జరిపిన వరంగల్లు పురపాలక సంఘమువారు ప్రఖ్యాతిప్రతికారుడయితి బొంబాయినుండి వెల్వడు ... జర్నల్ సంపాదకుడూ అయిన సదానంద్ గారి అకాలమరణమునకు సంతాపాన్ని వెల్లడించారు. ఈ సమావేశాలకు పురపాలక సంఘాధ్యక్షులు టి. హాయ ... గారు అధ్యక్షత ...

శ్రీ వి. ఎన్. రావు మృతికి విద్యుత్‌సంస్థ సంతాపం

తెనాలి వ్యాయామశాల మృతి

రేడియో

ఆదివారం, డిశంబర్ 6 తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలెనే ఆంగ్లమున వా॥.

మ॥ 1.0 మద్రాసు వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1.40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 4.0 బొమ్మరిల్లు

సా॥ 5-30 కె. కల్యాణ్ వేణువు 8 0 గీతావళి శ్రీరంగం గోపాలరత్నం (రి) 6-15 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-20 ఫిడల్ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం బుర్రకథ లేక హరికథ 7 0 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం బుర్రకథ లేక హరికథ తిరువాయి 7-30 వినోద కార్యక్రమం కృతోత్సవ సద్యః ... కృతి వింజమూరి శివరామారావు 8.0 చావలి కృష్ణమూర్తి (గాత్రం) 8-50 పార్లమెంటు కార్యక్రమ సమీక్ష (ఆంగ్లం) 9.0 ఆంగ్లమున వా॥ 9-15 ...

... హారం (రి) 1.50 తెలుగున వా॥ 2-0 వయొలిన్ నిలయ విద్వాంసుడు 2-15 ఆటవిశ్రాంతి 3.0 మద్రాసు (ఎ) వలె 4.0 గీతమాలిక (రి) 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-15 వాద్యసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం బుర్రకథ లేక హరికథ 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం బుర్రకథ లేక హరికథ (తరువాయి) 7-30 మద్రాసు (ఎ) వలె 7-45 శ్రోతల కోరికలు (తమిళం) 8-0 మద్రాసు (ఎ) వలె 8-30 జి. శ్రీనివాసన్ ఎన్. కోమలవల్లి వయొలిన్ 9.0 మద్రాసు వలె 9-15 భిక్షుప్రతిజ్ఞ (సంగీతకథా కాలక్షేపం) వాదిరాజ భాగవతర్ 10-0 శ్రోతలు కోరిన పాటలు.


హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రి) 7-0 తెలుగున వా॥ 7-15 పద్మాగోపాల కృష్ణన్ డీక్షితర్ కృతులు 7-45 అరిస్రఫ్ ఘజల్ 8.0 ఆంగమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 గోవిందరావ్ దాస్తలే 8-45 ఘజల్ 9.0 ఆలోచనలు (పిల్లల కార్యక్రమం) ...











ఆంధ్ర వ్యవహారాలను కాంగ్రెసు కార్యవర్గం చర్చించదు

ఉప ముఖ్య మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 4: "ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాలు కాంగ్రెసు కార్యవర్గంలో చర్చింపబడుతవా?" అని ఢిల్లీ వెళ్లేముందు ఉప ముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి ప్రశ్నించగా "చర్చించడానికి ఏమున్నదీ?" అని ఆయన జవాబు చెప్పారు.

నివేశన స్థలాల విక్రయం

హైదరాబాదు సిటీలో అసెంబ్లీ బిల్డింగ్సు ప్రక్క గొప్పవారి బంగళాల వద్ద చక్కని నివేశన స్థలాలు గలవు త్వరలో ధరలు పెరుగగలవు. విశాలాంధ్రకు కేంద్రస్థానం కాబోవు ఈసిటీలో నివేశన స్థలాలు పొందు అవకాశాన్ని వదులుకోవద్దు. చ॥ గ॥ రు. 10 నుండి 20వరకు ధర కలవు. వివరాలకు: పో. బా. 157, హైదరాబాదు-దః

పోలీసు డిపార్టుమెంటు


ఆంధ్ర ప్రభుత్వము

(ఫైర్ సర్వీస్ బ్రాంచి)

వేలం నోటీసు

1953 డిసంబరు 15 వ తేది మంగళవారం తిరుపతి, ఫైర్ స్టేషనువద్ద బహిరంగ వేలములో ఫైర్ సర్వీసు బెయిలర్ పంపు M.S.C 7327-1940 మాడల్ విక్రయింపబడును. ...

డిస్ట్రిక్టు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, చిత్తూరు.



పిఠాపురం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంవారు ఇటీవల జరిపిన గురజాడ, ధర్మవరం వర్ధంత్యుత్సవాలలో పాల్గొన్న శ్రీ డాక్టరు పన్యాసిరాజు, రాంషా, సోమసుందర్, తిణికెళ్ల సత్యనారాయణమూర్తి, ముల్యాల శివరామకృష్ణ ప్రభృతులు.

మహాకవి గురజాడ అప్పారాయ వర్ధంతి

రాష్ట్రంలో పలుచోట్ల ఉత్సవాలు

గుడివాడ, నవంబరు 30: "గురజాడ అప్పారావుగారు యుగకర్త. గిడుగు రామమూర్తిగారు ప్రారంభించిన వ్యావహారిక భాషావాదానికి అప్పారావుగారు మూలాధారమని చెప్పవచ్చు. దేశమంటేయేమిటో, మనిషి అంటేయెవరో వాడి విధ్యుక్తధర్మమేమిటో తెలిపేపాటలను సృష్టించడంద్వారా గురజాడ వారు ఆంధ్ర జాతికి అమూల్యమైన సేవచేశారు" అని స్థానిక కళాశాల ప్రాచ్యభాషా సమితి ఆధ్వర్యాన జరిగిన నవ్యాంధ్ర సాహిత్యనిర్మాత, మహాకవి గురజాడ అప్పారాయకవి వర్ధంత్యుత్సవానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ కవికొండల వెంకటరావుగారన్నారు.

'దేశమును ప్రేమించుమన్నా' అన్న గురజాడవారి గేయంతో సభ ప్రారంభమైంది. యర్రాజు మాధవాచార్యులుగారు అధ్యక్షుణ్ణి, ఉపన్యాసకులు శ్రీ ముల్లాది సూర్యనారాయణశాస్త్రిగారినీ సభికులకు పరిచయం చేశారు.

వెంకటరావుగారు తమ ప్రసంగంలో ఇంకా యిలాఅన్నారు:

"ఛందోబద్ధమైనంతమాత్రాన కవిత్వం రసవంతంగావుండదు. మృదుమధుర శైలిలోను, గంభీరభావం ...

... పోషింపబడుతుంది. ఈ విషయం కన్యాశుల్కంలో బుజువైంది. కన్యాశుల్కం అంతా ఒక యెత్తు గిరీశం ఒక యెత్తు. ఆ పాత్ర అత్యద్భుతసృష్టి. దానికంతకూ ప్రాణం సంభాషణలో వున్నది"

ఆ తరువాత సొంత కృషివల్ల విమర్శనా పద్ధతి అలవరచుకోవలసిందిగాను, పరీక్షలపై దృష్టితో విద్యాభ్యాసం చేయవలసిందిగానూ శాస్త్రిగారు విద్యార్థులకు సలహా చెప్పారు."

కొకాని నరసింహారావుగారు గురజాడ వారేవిధంగా సాహిత్యాన్ని ప్రజాబాహుళ్యానికి అందచేసిందీ వివరించారు.

యర్రాజు మాధవాచార్యులుగారు సూర్యనారాయణ శాస్త్రిగారిని నూతన వస్త్రాలతో సన్మానించారు.

అనంతపురం

అనంతపురం, డిసెంబరు 1: లలిత కళాసమితి ఆధ్వర్యాన నిన్న సాయంకాలం జిల్లా బ్యాంకు జ్యూబిలీ హాలులో పప్పూరి రామాచార్యులుగారి అధ్యక్షతన మహాకవి గురజాడ అప్పారావుగారి వర్ధంతి సభ జరిగింది.

రామాచార్యులుగారు తొలి ప్రసంగంలో యిలా అన్నారు.

...

అధ్యక్షులు తుదిపలుకులలో మహాకవి అంటే అర్థమేమిటో చెప్పడం కష్టమనీ తమ దృష్టిలో గురుజాడ మహాకవి అంటు యిలాన్నారు.

"రామాయణకావ్యంలోని రాముడు సీత ఆంజనేయులు మనం మరచిపోవాలన్నా మరపురాని పాత్రలు. అట్లనే గురజాడ మహాకవి కన్యాశుల్కంలో గిరీశం మధురవాణివంటి గొప్ప పాత్రలు సృష్టించాడు. వాటిని మనం మరచిపోలేము. అందుకనే గురజాడ మహాకవి కన్యాశుల్కంలో కవి తన ప్రాంతీయభాష నే ఉపయో...

...కులు గుర్తిస్తున్నట్టు తెలన్నారు.

పిమ్మట అధ్యక్షులు తమ అంతోన్యపన్యాసంలో రాయలవాటి హంపీ విద్యానగరంకాని, ధర్మవరం రాఘవ ప్రభృతులు పెట్టిన బళ్ళారి కాని నేటి ఆంధ్రరాష్ట్రంలో లేక పోవడం విచారణీయం అన్నారు. అతరువాత "కవిః క్రాంతి దర్శీ సర్వదృక్" అన్న శ్రీ శంకరాచార్యుని నుడివికి శ్రీ గురిజాడ తగిన మనిషి అనీ ఆయన సృష్టించిన ప్రతి కథాఖండము క్రాంతి దర్శనంతో పునీతమైనదనీ అన్నారు.

కార్యదర్శి కృతజ్ఞతాభివందనాలతో సభముగిసింది.

ఆలమూరు

ఆలమూరు నవంబరు 30: నేటి పుదయం "విశ్వశ్రీ" పత్రికా కార్యాలయంలో జరిగిన గురజాడ వర్ధంతి సభకు అధ్యక్షత వహించిన "ఉమశ్రీ" అప్పారావుగారు తెలుగువాడుకనుక నే కన్యాశుల్కం వంటి తెలుగు జాతీయ భారతం వ్రాసి పెట్టాడన్నారు.

ఆ తరువాత "కనక్ ప్రవాసి"మాట్లాడుతూ కలియుగ కర్త అయ్యేదీ లేనిదీ ప్రజాభిప్రాయం పై ఆధారపడి వుంటుందన్నారు. చిర్రావూరి సుబ్రహ్మణ్యంగారి ప్రసంగానంతరం విశ్వశ్రీ సంపాదకులు పురాణపండ రామమూర్తి గారికృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది.

చెన్నపట్నం

...

వికాసమూ అనగనగ కరతలామలకం. ఈయన నూతన నాటక శకానికి ప్రజాకవి. తన వ్యావహారిక భాషావాదం ప్రజల ఉద్యమం అన్నారు ఆయన. విమర్శించినవారియెడ కూడా ఈయనకూ స్నేహమే. అప్పారావుగారు అందమైన, హృద్యమైన కవిత్వం అల్లినారు. కథలలోనూ, నాటకాలలోనూ, ధర్మబీజగుణాన్ని వెలిగించి చూపించారు. వీరి 'దిద్దుబాటు' అందమైన చిన్నకథ. ఇదే మొదటి కథానికయేమో! ఇలాంటి కథలు తెలుగులో ఎన్నో లేవనాలి వీరి కన్యాశుల్కం రివసం నాటకంలాగే వచ్చింది కాని తిప్పిరాయుడంలో సమకాలిక ప్రపంచానికి ప్రతిబింబంఅయి పోయింది. యస్. శ్రీనివాసఅయ్యంగారు తిప్పిరాయుని సలహా యిచ్చారట. హాస్యంలో కరుణారసం. ఒప్పించడం సామాన్యమైన విషయంకాదు. అప్పారావుగారు హాస్యరసంలోనే కరుణారసం ఒప్పించారు. వారి కన్యాశుల్కంలో యిది స్పష్టంగా గోచరిస్తుంది. అప్పారావుగారు ఎప్పుడూ బతికివుంటే మనిషి. దేశం తీయా గా కొనుండా వుండేగోజులో ఆయన జీవించాడు. ఆయన దనిపోయిన చాలా రోజులకి దేశం మేలుకుని తనకు వెలుగు చూపిన ఆ మహాకవిని వెనక్కు తిరిగి చూచింది. విద్యార్థులంతా ఆయన రచనలు చదవాలి"-తరవాత శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

...వునారు. అప్పారావుగారు అందులో రెండోరకానికి చెందినమనిషి. కవిత్వం ప్రజలకోసం రాయాలి ప్రజల వినోదం కోసం రాయకూడదు. వినోదంకాదు సాహిత్య ప్రయోజనం. అప్పారావుగారు మహాకంటె చాలా గొప్పవారు. నవ్యాంధ్ర సాహిత్యానికి ఆయన జైతశివుడు. విద్యార్థులందరూ అప్పారావుగారి రచనలు చదివి ప్రజలకు ఉపయోగపడే కవితలు అల్లాలి అదే అప్పారావుగారు తన రచనల ద్వారా లోకానికిచ్చిన సందేశం"

తరవాత కళాశాల విద్యార్థి డాః ఝేల్ మైకేల్ వందన సమర్పణంతో సమావేశం సమాప్తమయింది. సమావేశానంతరం అతిథులకు తేనీటివిందు జరిగింది.

హైదరాబాదులో

హైదరాబాద్, నవంబర్ 30: నేడు సాయంత్రం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం హాలులో తెలంగాణా రచయితల సంఘం పక్షాన మహాకవి గురజాడ అప్పారాయ వర్ధంతి సభ జరిగింది. శ్రీ దాశరథి అధ్యక్షత వహించారు. "గురజాడ కవి రచనలకు భూత, భవిష్యద్, వర్తమానాలూ, స్వదేశీ, పరదేశీ వ్యత్యాసాలూ లేవు. అవి సార్వకాలికములు, సార్వజనీనములు, సార్వదేశీయములు. ప్రతి సభారంభంలో తెలుగువారు గురజాడవారి దేశభక్తి గీతాన్ని పాడుకొని తీరాలి" అని ...

...సభ విజయవంతంగా ముగిసింది. సభకు హైదరాబాదు మేయరు ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు ఖండవల్లి లక్ష్మీరంజనంగారు, ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు, పల్లా దుర్గయ్య, బి. రామరాజుగారలు హాజరైనారు. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, డిశంబరు 4:

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం

1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబోమ్మ సీల్సుటాక్సుతో సహా	రు. 56-12-0
పెట్టా బంగారు తులం	రు. 82-2-0
మూస బంగారు	రు. 80-10-0
పీముపండి తులం100 కి కడి	152-0-0
చిల్లర ధర	రు. 1-9-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-8 ఎక్స్‌పోస్టా గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా) రు. 135-140

వేరుశనగనూనె ఎక్స్‌పెల్లర్ విలో 8% (500పౌ.) కడి చిల్లరధర రు. 264-0-0

ఒంకోయనూనె (87½ పౌనులు)	
అంబుమార్కు	రు. 82-4-9
ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా	83-4-9
రాజా బ్రాండ్	రు. 81-4-9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైదరాబాద్, డిశంబరు 4:

బంగారం తు. 1-8	80-9-0
వెండి 100 తు.	147-6-0
పసుపుపల్లా	105-127-0-0
పెసలు	83-0-0-85-8-0
కందులు	32-0-0-36-8-0
మినుములు	34-8-0-39-0-0
లంకలు	34-8-0. 35-8-0
ఉలవలు	23-28-8-0
కందిపప్పు పెద్దది	50-0-0-52
కందిపప్పు చిన్నది	46-47-0-0
పెసరపప్పు	50-0-0-51
వేరుశెనగపప్పు	54-55-0-0
మినప పప్పు	65-0-0
ఆముదాలు	51-8-0, 58-2-0
చింతపండు	85-0-0-188-0-0
మిర్చి	165-0-0-255-0-0
కుసుములు	48 0-0-51-12-0
ధనియాలు	6-7-12-0
ఆవాలు	9-8-0-9-12-0
ఉల్లిగడ్డలు	20-0-0-38-0-0
నువ్వులు	64-0-0, 80-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిశంబరు 4: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 తు.)	150-4-0
బంగారం (1 తు.)	81-2-0
సావరిన్	56-6-0

కలకతా ధరలు: — 149-10-0 81-7-0 సావరిన్ 57-4-0.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.